ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 21-05-2025 పేజీలు : 10

# ఈ-శ్రమ్‌పై నిర్లక్ష్యం

సిరిసిల్ల : అసంఘటిత రంగ కార్మిక వర్గాలకు ఎన్నో ప్రయోజనాలతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్‌పై రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనాసక్తి కనబడుతోంది. కార్మికుల్లో అవగాహన కల్పించడంలోనూ విఫలమవుతున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. నాలుగేళ్లు దగ్గర పడుతున్నా ఈ-శ్రమ్ నమోదు నామమాత్రంగానే ఉంది. 2021 ఆగస్టు నుంచే ఈ-శ్రమ్ నమోదు ప్రక్రియ మొదలైనా నిర్లక్ష్యంగానే కొనసాగుతోంది. 16 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉండి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న శ్రమజీవులందరూ ఈ-శ్రమ్ నమోదుకు అర్హులు. ఈ-శ్రమ్‌లో చేరిన కార్మికులకు 12 అంకెల ప్రత్యేక యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నంబరుతో కేంద్ర ప్రభుత్వం గుర్తింపు కార్డును అందిస్తుంది. నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద కార్మికుడు మరణించినా, ప్రమాదాల్లో అంగవైకల్యం చెందిన బీమా సౌకర్యం వర్తిస్తుంది. కేంద్ర బడ్జెట్‌లోనూ ఈ-శ్రమ్‌పై ప్రత్యేక కేటాయింపులు జరిగాయి. అసంఘటిత రంగ కార్మికులకు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలు వర్తింపజేయడానికి ప్రామాణికంగా ఉంటుంది. ఇందులో వ్యవసాయ కూలీలు, అడ్డా కూలీలు, భవన నిర్మాణ రంగాల్లో పని చేసే లేనివారందూ నమోదు చేసుకునే వీలు ఉంది.






## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ
# స్కానింగ్ సెంటర్లపై సమీక్ష


4 లో..

## 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్‌లో వివరాలను
# నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


6 లో..

# వడదెబ్బతో ఒకరి మృతి



**గణపురం ప్రజాజ్యోతి మే 20:**
గణపురం మండల కేంద్రానికి చెందిన భామండ్లపల్లి కుమారస్వామి (40) మంగళవారం వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కుమారస్వామి సోమవారం మధ్యాహ్నం సమయంలో బయట పనికి వెళ్లి వచ్చి అలసటకు గురయ్యాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నిద్రకు ఉపక్రమించాడు. మంగళవారం ఉదయం అతడిని లేపే ప్రయత్నం చేయగా కుమారస్వామి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అద్భుత నిర్మాణం కోటగుళ్ల ఆలయం

**ఆలయ శిల్ప సంపద భావితరాలకు అందించాలి**

**తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి**



**గణపురం ప్రజాజ్యోతి మే 20:** కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతమని తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం ఆయన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఘన స్వాగతం పలికారు. మొదట గణపతి, నందీశ్వర గణపేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్ప సంపదని పోలిన విధంగా కోటగుళ్ల ఎంతో అద్భుతంగా ఉన్నాయని తను వరంగల్ లో పని చేసిన సమయంలో ఎప్పుడు ఇక్కడికి రాలేదని ఈ ఆలయంలో పూజలు జరుగుతున్న విషయం తమకు తెలియదన్నారు. మొట్టమొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని ఇక్కడి వాతావరణం తనకెంతో నచ్చిందని అన్నారు. కాటేశ్వరాలయం నందిమండపం నాట్య మండపాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపారు. అనంతరం హరిత అతిథి గృహం ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను పరిశీలించారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తారని అన్నారు. ఆయన వెంట చిట్యాల సిఐ మల్లేష్, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.

## బుద్దారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగెల్లి సాగర్



**గణపురం ప్రజాజ్యోతి మే 20:** గణపురం మండలం బుద్దారం యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నాగెలి సాగర్ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో గణపురం మండలం మాజీ వైస్ ఎంపీపీ విడిద నేని అశోక్ గఆధ్వర్యంలో బుద్దారం గ్రామం లో యూత్ కాంగ్రెస్ కమిటీ ని ప్రకటించారు. అధ్యక్షులుగా నాగెల్లి సాగర్ ఉపాధ్యక్షులు ఉరడి మురళి ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరు కిరణ్ కార్యదర్శి మల్లవేని రాజేష్ కోశాధికారి మునుకుంట్ల విక్రమ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండ్ర ఆగం రావు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ వంగపల్లి భాస్కర్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు లాదల్ల బిక్షపతి మాలభద్రయ్య గడ్డం సదయ్య గడ్డం బిక్షపతి పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు ఉన్నత స్థాయికి వెళ్ళాలి

**-జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి చిర్ర రఘు**





**గణపురం ప్రజాజ్యోతి మే 20:**
గణపురం మండలం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను వివిధ మండలాలలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా నేడు గణపురం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్ క్యాంపు ని జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి శ్రీ చిర్రా రఘు సందర్శించారు. డి వై ఎస్ ఓ మాట్లాడుతూ క్రీడాకారులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని బాల్ బ్యాడ్మింటన్ క్రీడలలో మెలకువలు నేర్చుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ కోచ్ రవీందర్ , ఫిజికల్ డైరెక్టర్, పి ఈ టి ప్రెసిడెంట్ ఎస్ రమేష్ పి ఈ టి సెక్రెటరీ ఎస్ సురేష్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు దాతల సహాయంతో ఉదయం టిఫిన్స్ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ భోజన సౌకర్యానికి సహకరించిన దాతలు హనుమకొండ పీసీ సతీష్ అంజాద్, రాజు, పీసీ సదయ్య, కంచర్ల సతీష్, పసునూటి శంకర్, సతీష్, మైలారం అశోక్, రవి రెక్స్, జెన్కో కృష్ణకర్ అందించడం జరిగింది. బాల్ బ్యాట్మెంటన్ వేసవి శిక్షణలో భాగంగా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు పసునూటి అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మహిళలపై దాడి చేసిన మాజీ ఎంపీటీసీని శిక్షించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి   బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి మే 20:**
గణపురం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలపై బుర్రకాయల గూడెం మాజీ ఎంపీటీసీ కాల్వ సాగర్. దాడి చేసి గాయపరిచి న నిందితుల్ని కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం బుర్రకాయల గూడెం గ్రామంలోని కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను వారు పరామర్శించి దాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనజ్యోతి ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల కు ప్రభుత్వం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేసింది. వాళ్ళ సెంటర్లో ధాన్యం కాంటాలు పెడుతున్న క్రమంలో మాజీ ఎంపీటీసీ సాగర్ కుటుంబ సభ్యులు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచారన్నారు. ఈ దాడిలో ఆకుల రేణుక అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారన్నారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ నాన దుర్భాష లాడని పేర్కొన్నారు. అధికార పార్టీ అండ దండలు చూసుకొని ఎంపిటిసి కుటుంబం బరితెగించి దాడులకు దిగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాజీ ఎంపిటిసి సాగర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుండా గిరి చేస్తున్న సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలన్నారు. దాడి చేసిన వారందరిని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం మంజూరు అయినప్పటికీ గత రెండు మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అయినప్పటికీ గత రెండు మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళలకు న్యాయం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్. మండల నాయకులు సోమ దామోదర్. మాదాసు మొగిలి. ప్రవీణ్. కొనుగోలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# టేకుమట్ల లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**టేకుమట్ల మే 20 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండల కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మాలధారణ వేసిన హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ నగరన సంకీర్తన, శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్, లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి పట్టాభిషేక ఫోటోని ప్రత్యేక వాహనమంలో ఉంచి, జిల్లేడు పూలదండ, లిల్లీ పూల దండ, బంతిపూల దండ, నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. వాహనానికి హనుమాన్ జెండలు కట్టి, హనుమాన్ భక్తులు గ్రామస్తులు జెండాలను చేతబట్టి టేకుమట్ల రామకృష్ణాపూర్ (టి) గ్రామంలోని వాడవాడలో శ్రీరామ జయరామ జయ జయ రామ అంటు రామనామ హనుమనామ సంకీర్తనలతో తిరిగారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శోభయాత్ర నగర సంకీర్తన తో టేకుమట్ల గ్రామం లో రామనామం, హనుమనామాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఓల్లాల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరరావు, నేరెళ్ల రామకృష్ణగౌడ్, దాసరి కుమార్, మహేందర్, బుస వెంకటేష్, గురు స్వామి సీతయ్య, హనుమాన్ భక్తులు కొయ్యల చిరంజీవి, వంగ నరేష్, గుండ వెంకన్న, రావికంటి రంజీత్, ఆడిచెర్ల శంకర్, ఆకుల శశి కుమార్, కొయ్యల రాము, వేణు, తిప్పన వేణి దినేష్, యుగేందర్, శ్రీకాంత్, సరోత్తం, రాములు, బుక్యయ్య, కృతిక్, బన్నీ, పారిజాతం, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

**మతోన్మాద విధానాలతో లౌకికత్వానికి ప్రమాదం**

**ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**

**నర్సంపేట, ప్రజాజ్యోతిః**

దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు ఎదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదని అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు ఏ లక్ష్యం



లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బోజియా నాయక్ ను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**


**రాయపర్తి, మే 20 ,ప్రజా జ్యోతిః**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంబాధిత కుటుంబనికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ భోజ్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు తక్షణమే స్పందించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా



నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, జెతురం తండా ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహూకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి, మే 20 ,ప్రజా జ్యోతిః**

ఃరాయపర్తి మండలం,గట్టికల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెవ్వుకాశీనాథం-హేమలత దంపతుల కుమార్తె కృష్ణవేణి-ప్రశాంత్ ల వివాహ మహోత్సవ వేడుక గత కొద్ది రోజుల క్రితం జరగగా మంగళవారం నూతన దంపతులను కలిసి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, హమ్య మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, ఎండి నయీం, కృష్ణమాచారి,పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకాయల గూడెం దాడి ఘటన పై పోలీసుల విచారణ

**దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు**

**గణపురం ప్రజాజ్యోతి మే 20ః**

గణపురం మండలంలోని బుర్ర కాయలగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రం



వద్ద సోమవారం జరిగిన దాడి ఘటనపై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం విచారణ చేపట్టారు. దాడి జరిగిన సమయంలో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మహిళలు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవ జరిగిన తీరుపై ఆరా తీశారు. సోమవారం జరిగిన దాడి సంఘటనపై బాధితుల నుండి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మహిళా సమాఖ్య ఏపీఎం ఇమామ్, సిసి బాబాలను పిలిపించి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎస్ఐ సూచించారు.

## ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి మే 20ః** గణపురం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, శ్రీరామభక్తుడైన హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఆకాంక్షించారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు కట్టపై కొలువుదీరిన శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు



బోనాల రాజమౌళి - ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. కాగా, ఈరోజు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయన్నారు. దీక్ష చేపట్టడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగడంతో పాటు ఎదుటివారికి మేలు చేయాలనే మనస్తత్వం అలవాటు అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. గత నాలుగేళ్లుగా రాజమౌళి సార్ దంపతులు ఇలాంటి కార్యక్రమాలు పూజా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ చోటేమియా లాదెళ్ల యాదగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం

**టేకుమట్ల మే 20 ప్రజాజ్యోతి న్యూస్ఃసంస్థ** గత ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి పిలుపు మేరకు వెల్లంపల్లి ఎంపిటిసి స్థాయి ఇన్చార్జులు బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్,



ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి ముఖ్య అతిథులుగా చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,బండ రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వెల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తోడేటి కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు బలం బలగం రాబోయే స్థానిక ఎన్నికలలో టికెట్ ఎవరికి ఇచ్చిన పార్టీ పిలుపుమేరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీకి అండగా ఉండాలని అన్నారు.వేల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుకుర్రె ప్రభంజన్, మిట్టపల్లి సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి కట్ల రమేష్,కోశాధికారి మిట్టపల్లి మహేందర్, కార్యదర్శి కుర్రె సమ్మయ్య,సహాయ కార్యదర్శి పంజాల స్వామి,ప్రచార కార్యదర్శిలు శ్రీపతి శ్రీనివాస్,మిట్టపల్లి పోశాలు,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.

# ఎల్ బి కళాశాలలో ఎన్.సి.సి క్యాడేట్లకు సర్టిఫికెట్లు ప్రధానం





**వరంగల్ సిటీ, మే20 (ప్రజాజ్యోతి):** నగరంలోని ములుగు రోడ్డులో గల లాల్ బహదూర్ కళాశాలలో ఎన్ సి సి పదవ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఎన్ సి సి%-% సి సర్టిఫికెట్ పూర్తి చేసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్సిసి కేడేట్స్ కు మంగళవారం కళాశాల సెమినార్ హాల్లో సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు బెటాలియన్ ఆడం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే తెలిపారు. 2024 -25 వరంగల్ ఉమ్మడి జిల్లా ఎల్ బి కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్, సి.కే.యం, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ, వాగ్దేవి, చైతన్య, ఏబీవీ ప్రభుత్వ కళాశాల జనగాం, విద్యా జ్యోతి ఘనుపూర్ కళాశాలలో నుండి ఎన్సిసి క్యాడేట్స్ సర్టిఫికెట్లు స్వీకరించారని లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే తెలిపారు. సి- పూర్తి చేసుకున్న విద్యార్థులు భారత ఆర్మీలో నేరుగా ప్రవేశాలు పొందవచ్చని రాతపరీక్ష లేకుండానే ఆర్మీకి ఎంట్రీ ఉంటుందని పేర్కొన్నారు. భారత ఆర్మీ రెండవ ఉపసైనిక దళమైన ఎన్సిసి రోజురోజుకు పటిష్టంగా, యువతకు ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. యువత భారత ఆర్మీలో ప్రవేశించి దేశ సేవకు ముందుకు రావాలని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతో క్రమశిక్షణతో కలిగిన ఎన్సిసి ప్రపంచంలోనే అతిపెద్ద యువత నిండిన ఆర్గనైజేషన్ అని దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండేది ఎన్సీసీ అని అన్నారు. కేంద్ర రక్షణ శాఖలో 1948లో ఏర్పడి అందులో సమాజంలో క్రమశిక్షణ, కొత్త నాయకత్వం, దేశభక్తి, జాతీయభావం, సమైక్య స్ఫూర్తి, క్రమశిక్షణ కలిగిన యూత్, కఠోరమైన శిక్షణ దేశభక్తి ద్వారా దేశ రక్షణ కోసం ముందుకు వచ్చి మిగతా విద్యార్థులకు సమాజానికి అనేక సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా ఎన్సిసి విధులు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తు సైన్యములోకి రావాలని, అగ్నివీర్, పారా మిలిటరీ, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ , అస్సాం రైఫిల్స్, సిఐఎస్ఎఫ్, రాష్ట్ర పోలీస్, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ మరియు ప్రభుత్వ సంస్థల్లో ఎన్సిసి ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని దీన్ని ఉపయోగించుకొని జీవితంలో క్రమశిక్షణ కలిగిన పౌరులుగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్నెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ట్రైనింగ్ ఆఫీస్ ఇంచార్జ్ కుమారస్వామి, జీవన్, జై రామ్ సింగ్,సుబేదారి మేయర్, హవల్దార్ దీపక్, హవల్దార్ భాష , ఖబర్దార్ దశరథ్, ఎన్సిసి పిఐ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై సమీక్ష



**వరంగల్ కలెక్టరేట్, మే 20(ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉన్న కళాజాత బృందాలచే అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో కొన్ని మండలాల లో లింగ నిర్ధారణ చేయడం వలన బాలికల నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉంటుందని, ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిసిపి ఎన్డిటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పక్షుల నిర్వహణ సెంటర్ల పై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపినారు. ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరము పర్యవేక్షణలో ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగాఉన్నామని తెలిపినారు. మండల పరశు రాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్స

## - ఒకే సమయంలో రెండు ప్రధాన మూత్రశయ శస్త్రచికిత్సలు




**వరంగల్ సిటీ, మే20(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని మెడి కవర్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. వివరాల్లోకెళితే 8 సంవత్సరాలుగా శరీరంలో ఉండిపోయిన, పూర్తిగా ఎన్క్రస్ట్ అయిన, విరిగిన డీజే స్టెంట్తో బాధపడుతున్న 42 ఏళ్ల వ్యక్తికి మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా పలు కేంద్రాలలో మూత్రపిండం తొలగించాలన్న సలహాలు ఇచ్చిన సందర్భంలో డా.డి సిరీష్ భారద్వాజ్, (కన్సల్టెంట్ యూరాలజిస్ట్) మూత్రపిండాన్ని కాపాడుతూ ఒకే సమయంలో సపయిన్ పీసీఎన్ఎల్ మరియు ఓపెన్ సుప్రాప్యూబిక్ సిస్టోలిథోటమీను విజయవంతంగా నిర్వహించారు. పేషంట్ గత ఆరు నెలలుగా తీవ్రమైన మూత్ర విసర్జన సమస్యలు, దిగువ మూత్రపథం లక్షణాలు మరియు సుప్రాప్యూబిక్ నొప్పితో బాధపడుతున్నాడు. స్కానింగ్లో స్టెంట్ శరీరంలోనే ఉండి, పై భాగంలో 21%ఇ%16 మి.మీ రీనల్ రాయి మరియు దిగువ భాగంలో 51%ఇ42ఇ%31 మిమీ బ్లాడర్ రాయి ఉన్నట్లు గుర్తించబడింది. స్టెంట్ చివరి భాగం విరిగిపోయి బ్లాడర్లోకి జారిపోయింది. ఇది ఎఫ్ఈ కాల్ గ్రేడ్ %×ు% స్థాయికి సరిపడే తీవ్రమైన ఎన్క్రస్టేషన్ కేసుగా గుర్తించబడింది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటూ, మెడికవర్ వైద్య బృందం మూత్రపిండాన్ని తొలగించకుండా రక్షించే వ్యూహం ఎంచుకుంది. సపయిన్ పి సి ఎన్ ఎల్ ద్వారా రీనల్ స్టోన్ తొలగింపు, పాత స్టెంట్ తొలగింపు మరియు రీ-స్టెంటింగ్ చేయబడింది. ఆపై బ్లాడర్ గోడ పలుచగా మరియు ట్రబెక్యులేటెడ్ ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ సుప్రాప్యూబిక్ సిస్టోలిథోటమీ చేయాల్సి వచ్చింది. ఈ రెండు శస్త్రచికిత్సలు ఒకే సెషన్లో, ఒకే సర్జన్ చేత, రోగిని తిరిగి ఉంచాల్సిన అవసరం లేకుండా సుపైన్ పొజిషన్లో పూర్తయ్యాయి. పోస్ట్-ఒపరేటివ్ సమయంలో పేషెంట్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా కోలుకున్నారు. రెండో వారం నాటికి పి.యు.సి తొలగించబడింది. నాల్గవ వారం నాటికి ఎస్ పి సి తొలగించబడింది. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నారు. సహజంగా మూత్ర విసర్జన జరుగుతోంది. ఆరు వారాల తర్వాత డీజే స్టెంట్ తొలగించి, మూత్రపిండాల పనితీరు అంచనాకు డిటిపిఎ స్కాన్ చేయబడుతుంది. డా. డి. సిరీష్ భారద్వాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలు సాధారణమైనవే కావచ్చు, కానీ ఒకే సెషన్లో, ఒకే సర్జన్ చేత, రోగిని తిరిగి ఉంచకుండా సుపైన్ పి సి ఎన్ ఎల్ పద్ధతిలో నిర్వహించగలగడం ఒక ప్రత్యేకత. మూత్రపిండాన్ని రక్షించగలగడం ఈ శస్త్రచికిత్స విజయానికి అసలైన విజయబిందువు అని అన్నారు. ఈ అరుదైన శస్త్రచికిత్స మెడికవర్ హాస్పిటల్స్లో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలు, నిపుణులు, నైపుణ్యం, రోగి కేంద్రిత వైద్యంకు ఒక మైలురాయిగా నిలుస్తుందనీ ఈ సందర్భంగా తెలిపారు.

# పెద్దమ్మ కాటమయ్య గుడి నిర్మాణం కోసం భూదానం

## -నా ఇష్టపూర్వకంగా మండల రెవిన్యూ అధికారి ముందు హామీ పత్రం రాసాను

## -భూ యజమాని కొత్వాల వెంకటరమణ

**సంగెం,మే20(ప్రజాజ్యోతి):**మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన కొత్వాల వెంకటరమణ తండ్రి కమలాకర్ రావు ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ గుడి,గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య గుడి కోసం 288/%ూ%/4/1 పట్టా భూమిలో నుండి 250 గజాల భూమినీ ఇవ్వడం జరిగిందని,నా కుటుంబికులకోరికమేరకు ఇష్టపూర్వకంగానే దానం చేస్తున్నానని, రెవెన్యూ అధికారులకు భూ దాన పత్రం అందజేశారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు గౌడ కులస్తులు వెంకటరమణను అభినందించారు.



# బూర్నపల్లి గుట్టలు కాళీఇష్టానుసారంగా అక్రమంగా తరలిస్తున్న మొరం

-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

-బహుజన స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్

-విసికె రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్





**టేకుమట్ల మే 20 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని బుర్నపల్లి గుట్టల్లో విచ్చలవిడిగా అక్రమంగా మొరాన్నితరలిస్తూ సహజ సిద్ధంగా ఏర్పడినటువంటి గుట్టలను ఖాళీ చేసినారు.రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యమా లేక జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యమా ఇష్టానుసారంగా తరలిస్తున్న మొరం రైతుల పొలాల కంటూ విచ్చలవిడిగా అక్రమంగా తరలిస్తున్నారు ఎవరి పర్మిషన్ తో తరలిస్తున్నారో శ్వేత పత్రం తక్షణమే విడుదల చేయాలి లేకపోతే తక్షణమే మండల రెవెన్యూ అధికారులను మైనింగ్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రకృతి సిద్ధంగా ఏర్పడినటువంటి గుట్టలు ప్రజల సొమ్ము ప్రజల ఆస్తి ఇది ఎవరో ఇక్కడ పోసిన గుట్టలు కావు కానీ ఎవరికి ఇష్టమైనట్టు వారు 24 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉన్నటువంటి గుట్టలను వేలంపాట పాడెదెవరు ఎవరు వేలం పాట పాడుతున్నారు ఎవరు దక్కించుకుంటున్నారు. తక్షణమే అధికారులు ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తా ఉన్నాం తక్షణమే అక్రమంగా తరలిస్తున్నటువంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సమావేశం



**వరంగల్ కలెక్టరేట్, మే 20(ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, ఎస్సీ కార్పోరేషన్ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి మరియు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సభ్యులు, సంభందిత అధికారులు పాల్గొని జిల్లాలో జరుగుతున్నా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మరియు అత్యాచార కేసుల విషయంలో పరిహారం చెల్లింపు ఇతర సమస్యలపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పునరావృ తమవుతున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి విషయాలలో చొరవ తీసుకొని తగు న్యాయం చేయుటకు పోలీస్ శాఖ రెవెన్యూ, సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నష్ట పరిహారం విషయానికొస్తే ప్రభుత్వం నుంచి రావలసిన పెండింగ్ నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నష్ట పరిహారాన్ని చెల్లించ గలమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువ కిరణాలు అనే పథకంలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. మహంకాళి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్స్ మెరుగు పరిచే విధంగా పర్యవేక్షణ ఉండాలని, సివిల్స్ రైట్ డే రోజున అన్ని శాఖల మండల అధికారులు పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లో రాజకీయం ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్ల లో నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించుటలో ప్రభుత్వ స్కూలు మెరుగు పద్దాయని అందుకు జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలిపారు.నమిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఏనుమాము ల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుండి వెస్టజీ అంతయు కాల్చడం వలన చుట్టూ ఉన్న ప్రాంతాలు పొల్యూషన్ కి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని అట్టి విషయంపై చొరవ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, సంబంధిత జిల్లా అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఈటెల



**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రం లోని ఎర్రగట్టు గుట్ట వద్ద గూడూరు అనూష,రమేష్ యాదవ్ లకు చెందిన లిటిల్ హార్ట్స్ డే కేర్ సెంటర్ ను పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్ పర్తి మరియు కమలాపూర్ మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం



**వర్ధన్నపేట, మే 20 (ప్రజా జ్యోతి ):** అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజా సేవలోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బిర్రు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో బిర్రు రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు తెచ్చుకున్న పాలన మార్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని అన్నారు. గత పాలనలో రాష్ట్రంను అధోగతి పాలు చేసినా ఆ సమస్యలన్నీ ఒక్కొక్కటికి పరిష్కరిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా పాలన సాగుతున్నదని అన్నారు. ప్రతిపక్షాలు ఉన్న కుట్రలు కుతంత్రాలు చేసి సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయాలని చూసినా ప్రజాక్షేత్రంలో ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంటుందని రాజు అన్నారు. చిత్త శుద్ధి కలిగిన ప్రతి పార్టీ కార్యకర్త ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని రాజు స్థానిక పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు , నాయకులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాలను అందుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు.గత పాలనలో భూ కబ్జాలతో చిన్నాభిన్నమైన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నదని అన్నారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ఎక్కడా కానరాని డబుల్ బెడ్ రూం ఇళ్లను అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీ. బీద ప్రజలకు నేటి ఆధునిక సమాజంలో అన్ని సౌకర్యాలు ఉండేలా పక్కా ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని రాజు గుర్తు చేశారు. అదే విధంగా ధరణి అనే దరిద్రంతో ఎంతో మంది సామాన్యులకు భూ సమస్యలను తెచ్చిపెట్టిన బీఆర్ఎస్ పాలన అంతం కాగానే భూ భారతితో శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని అన్నారు. మంగళవారం నల్లబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 150 మంది ప్రజలు వినియోగించుకున్నట్లు రాజు తెలిపారు. వీరిలో 50 మందికి కంటి పరీక్షలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికి వారం రోజుల్లో కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు నిర్వాహకులు బిర్రు రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరగోని యాదగిరి, బిర్రు చంద్రయ్య బిర్రు భాస్కర్, వెంకన్న, సంపత్ రెడ్డి గుండేటి శివాజీ బిర్రు సురేష్ బిర్రు రమేష్ పరశరాములు లోహిత భాస్కర్ గోలి కుమారస్వామి లోహిత ప్రభాకర్ కుమారస్వామి బిర్రు అరుణ్ ఆరెల్లి నాగరాజు నూనె హరీష్ పురుగుజ వినీత్ తో పాటు అగర్వాల్ కంటి హస్పిటల్ డా. హరికృష్ణ, శైలేజ, మేనేజర్ నృతాగాని లక్ష్మీనారాయణ, మదాసీ రమేష్, సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలి

### జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**దామెర, మే 20 (ప్రజాజ్యోతి)::** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. హజ్రత్ సైలాని బాబా గంధము ఉర్సు జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో మే 21వ తేదీ(బుధవారం) రోజున జరిగే గంధం జాతర ఉర్సు ఉత్సవాలను ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించి, అని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 20 (ప్రజాజ్యోతి) :**

ఈ నెల 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జల్ శక్తి అభియాన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో జల సంరక్షణ, వర్షపు నీటి పెంపుదలకు ఊట చెరువులు, కందకాలు, చెక్ డ్యామ్ పనుల్లో భాగంగా చిన్న, సన్నకారు రైతుల పొలంలో పంట కుంటలు, ఊట కుంటల తవ్వకం, నదీ పరీవాహక ప్రాంతాల్లో చెక్ డ్యాం నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణలో చెరువుల పూడిక తీయడం, కాలువల పూడిక తీయడం, బోర్ వెల్స్, రింగ్ ట్రెంచ్ లు, రిచార్జ్ పిట్ ల నిర్మాణ పనులపై పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా పనుల చిత్రాలను కూడా స్పష్టంగా ఈ నెల 31లోగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురి షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, ఏడీఏలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 20 (ప్రజాజ్యోతి) :**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉన్నతమైన, ఆదర్శవంతమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తోన్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పని




చేయాలన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం, కోర్సు ఇంఛార్జులు మల్లిఖార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




**రఘునాథపల్లి, మే 20 ( ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి మండల స్థాయిలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించే వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి గారు సూచించారు. 20-05-25 నుండి 24-5-25 వరకు ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వెల్ది మోడల్ స్కూల్ లో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రాథమిక పాఠశాల స్థాయిలో బోధించే ఉపాధ్యాయులు నిరంతర పాఠ్యంశాలపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యార్థులను సంసిద్ధులను చేయవచ్చని అందుకు అనుగుణంగానే ఈ యొక్క ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి మండల ఆర్పిలుగా వెంకటేశ్వర్ రావు, సురేష్, సంతోష్ రెడ్డి, రాజు, వ్యవహరించారు. అలాగే ఉపాధ్యాయులతో పాటు ఎమ్మార్సీ సిబ్బంది సమ్మయ్య, మల్లిఖార్జున్, రమేష్, కనకయ్య, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట (జీలుగు) విత్తనాల పంపిణీ**

**వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులను సాధించాలి.**

**రాయపర్తి మే 20 ప్రజా జ్యోతి:**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతులకు జీలుగు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై ర అందజేయు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు జీలుగ విత్తనాలనుపంపిణీ చేసినవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిపిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ వర్ధన్నపేట ఏఎంసీ డైరెక్టర్ కాజమియాపాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్%డ%మండల సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి ఏఈఓ వీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మాట్లాడుతూతెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోనీ భూసారం పెంచుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి రైతులు అధిక దిగబడులు సాధించాలని సూచించారు,రైతులు ఏ పంటలు అయితే అధిక గిట్టుబాటు ధర వస్తుందో వాటిపై దృష్టిసారించాలని,రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని,దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ప్రజాప్రభుత్వానికిదక్కుతుందనిభూభారతికొత్తపోర్టల్‌చట్టంతోరైతులకుప్రభుత్వంభరోసాకల్పించిందనిఅన్నారు,పంటలమార్పిడివిధానాన్నిపాటించాలన్నారు. ఈ. కార్యక్రమంలోఅధికారులు,మండల నాయకులు ఐ డ్డి ఎల్లారెడ్డి,ఈదులకంటిమహిపాల్‌రెడ్డి,బాన్సానాయక్,నేతావత్‌వీరునాయక్, మరియుస్థానికనాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

**- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**కొండ ఉప్పలయ్య**

**మరిపెడ,మే20(ప్రజాజ్యోతి):**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను. కార్మికులు సంఘటితంగా ఎదుర్కొని తిప్పికొట్టాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. మంగళవారం మరిపెడ తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాలు తర్వాత కూడా కల్పించిన రాజ్యాంగ హక్కులను అమలు కానేయకుండా మన పాలకులు అడ్డుపడుతున్నారని ఉప్పలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం గత వంద సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులను కార్మిక చట్టాలను అమలు చేయకుండా పాలకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చర్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు. అట్లాగే కార్మికుల హక్కుల కోసం కల్పించిన వాటిని సాధించుకోవడానికి కేంద్ర అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు సంఘటితంగా ఎదుర్కొంటూ తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బి. రాజయ్య, మధుసూదన్,కామిండ్ల వెంకన్న, సూరబోయిన బిక్షం,జామ్మూర్తి,ఎర్ర వెంకన్న,గివిజర్ల బాసు,కందాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్బంది పేడుతున్న కళాశాల మైదానం

**పట్టించుకోని సంబంధిత అధికారులు.**

**పరకాల, మే 20, ప్రజా జ్యోతి:**పరకాల ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పరకాల మున్సిపల్ మాజీ తాజా కౌన్సిలర్లు పోరండ్ల సంతోష్, పసుల లావణ్య రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణంలో ముఖ్య మైదానమైన ప్రభుత్వ కళాశాలలో కళాశాలను కూల్చి అందులో నుండి తీసిన బండలు ఐరన్ తదితర ముడి పదార్థాలను మైదానంలో ఎక్కడపడితే అక్కడ వేయడంతో వేసవి సెలవులకు వచ్చిన విద్యార్థులు క్రీడా మైదానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, అదేవిధంగా మహిళలు, యువకులు, వృద్ధులు తదితరులు క్రిడ మైదానంలో ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తూ ఉంటారని మైదానం సక్రమంగా లేకపోవడంతో పరకాల నుండి హుజురాబాద్ రోడ్డు మార్గంలో వాకింగ్ చేయడంతో ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని మైదానాన్ని ప్రజలకు వినియోగంగా తయారు చేయాలని డిమాండ్ చేశారు.





## రెడ్ క్రాస్ కార్య కలాపాల పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**జిల్లా కలెక్టరేట్, మే 20(ప్రజా జ్యోతి):**జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం, సొసైటీ ఎన్నికల నిర్వహణ, మరియు రక్త నిధి (బ్లడ్ సెంటర్) నిర్మాణ అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబ శివరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవి శ్రీనివాసరావు పాల్గొన్నారు.గవర్నర్ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఆదేశాల మేరకు, వరంగల్ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ (రక్త నిధి) నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం, యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ కార్య కలాపాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలని, సొసైటీ సభ్యత్వాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు.




## ఉరి వేసుకొని సింగరేణి కార్మికుని ఆత్మ హత్య

**గణపురం ప్రజాజ్యోతి మే 20:** కేటీకే వన్ గనిలో ట్రామర్ గా పనిచేస్తున్న సింగరేణి కార్మికుడు గాందే సిద్దార్థ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. చెల్పూరు శివారు రామప్ప కాలనీలో భార్య పిల్లలతో నివాసం ఉంటున్న సిద్ధార్థ సోమ వారం రాత్రి ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. సిద్ధార్థ్ మృతదేహానికి పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**పెరిగే ధరలను నియంత్రించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి..**

**మార్కెట్ యాడ్ ఎదుట సిఐటియు ధర్నా**

**సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్..**

**ఎల్కతుర్తి మే 20 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎల్కతుర్తి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ 11 సంవత్సరాల బిజెపి పాలనలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసేటువంటి విధంగా నరేంద్ర మోడీ పరిపాలన ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పెరిగే ధరలను నియంత్రించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను ఎక్కువగా మంజూరు చేయాలని, ఈ సందర్భంగా రమేష్ డిమాండ్ చేశారు రైతులకు కనీస మద్దతు ధర కల్పించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మోడీ విధానాలను నిరసిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రాకుల రమేష్ ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ మండల నాయకులు శనిగరం రాజయ్య రాజ్ కుమార్,ముదురుకుల యాదగిరి,సమ్మయ్య,రాజయ్య,సూర్య కిరణ్, కర్ణాకర్,రాజు,శ్రీకాంత్, అంబాల రాజు, స్వరూప నాతోపాటు కార్మికులు పాల్గొన్నారు.




# ఇనగాల చారిటబుల్ ట్రస్టు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంబించిన కుడా ఛైర్మన్ ఇనగాల.**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 20, ప్రజా జ్యోతి:** ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016/-, రెండవ బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని వినతి పత్రం అందించిన రైతులు

**పార్టీలకు అతీతంగా ఒక్కటైన రైతులు**



**దామెర, మే 20 (ప్రజాజ్యోతి)::** రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని దామెర మండల కేంద్రానికి చెందిన రైతులు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. రైతులురోడ్డు నిర్మాణంలో అందరి భాగస్వామ్యంతో కొంత మేర పనులు మొదలు పెట్టారు. దామెర మండలంలో రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు స్వచ్ఛందంగా అందరు కలిసి రోడ్డు పనులు చేస్తున్నారు. దామెర మండల కేంద్రం నుండి ఓగులాపూర్ శివారు వరకు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు సరిగా లేకపోవడంతో రైతులు బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో వ్యవసాయ పనులకు బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు అవుతున్నాయని ఎమ్మెల్యే కు రైతులు తమ గోడు వినిపించారు. రైతులు మాజీ ఎంపిటిసి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసి రోడ్డును మరింత అభివృద్ధి చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు దామెరుప్పుల సదయ్య, వేల్పుల సుధాకర్, దామెర స్వామి, దామెర సహోదరు, గాలి రామచందర్, మాదాపూర్ రమేష్, దామెర కుమారస్వామి, దామెరుపుల సాంబయ్య, దామెరకోర్నేలు, ఎడ్ల సంపత్, దామెరకోర్నేలు, దామెర ప్రకాష్, దామెర రామదాసు, ఆలేటి నాగరాజు, దామెర శారద, మాదరపు చేరాలు, పుల్లూరి సురేష్ పాల్గొన్నారు.

## కాసేపట్లో రిసెప్షన్..విద్యుత్ షాక్ తో పెళ్ళికొడుకు మృతి



**బయ్యారం, మే 20. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలో కోడిపుంజుల తండలో విషాదం చోటుచేసు కుంది. విద్యుత్ షాక్ తో పెళ్ళికొడుకు ఇస్లావత్ నరేష్ (26) మంగళవారం మృతి చెందాడు.బయ్యారం ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఎన్టీఆర్ జిల్లా కంకి పాడు గ్రామంలో వధువు ఇంట్లో వివాహం చేసుకొని,వరుడు స్వగ్రామం బయ్యారం మండలం కోడిపుంజుల తండాకు వచ్చి (రీసెప్షన్) ఏర్పాటు పనులలో నిమగ్నమై ఉండగా నీటి కోసం బావి వద్దకు వెళ్లి మోటారు ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురై ఇస్లావత్ నరేష్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.దీనితో ఆ గ్రామంలో విషాదం ఛాయలు అలుముకున్నాయి.వివాహం జరిగి 48 గంటలు గడవకముందే వరుడు విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడంతో రీసెప్షన్ కు వచ్చిన బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.కాళ్ళ పారాణి ఆరక ముందే భర్త మృతదేహన్ని చూసి నవవధువు జాహ్నవి ప్రియ ఆపస్మారక స్థితిలోకీ పోవడంతో హుటాహుటిన వైద్యం నిమిత్తం బంధువులు మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**హెచ్ఎం దేసు సతీష్ కుమార్**

**గణపురం ప్రజాజ్యోతి మే 20:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ ఇంచార్జ్, హెచ్ఎం దేసు సతీష్ కుమార్ కోరారు. ఈనెల 20 నుండి 24 వరకు అన్ని పాఠశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎస్ఏ) ఉపాధ్యాయులకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అన్ని స్థాయిలలో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీలు రమేష్, రాజయ్య, లింగయ్య, సాంబమూర్తి తదితరులు ఉన్నారు.



## ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**దేవరుప్పుల మే 20, (ప్రజాజ్యోతి):-** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అనిచిత వ్యాఖ్యలు చేసిన ఎన్ఆర్ఐ, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పై కేసు నమోదు చేయాలని కోరుతూ.. దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇష్టం వచ్చినట్లు దయాకర్ రావు పై మాట్లాడితే ఊరుకోనేది లేదని హెచ్చరించారు. చట్టపరంగా ఆమె పై చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులున్నారు.

## ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాన్ని మెరుగుపర్చుకోవాలి

**ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య**



**గణపురం ప్రజాజ్యోతి మే 20:** ఉపాధ్యాయులు తమ బోధనా విధానాన్ని మెరుగుపర్చుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోర్సు డైరెక్టర్, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలని మరింత మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయుల అభ్యాసన ఫలితాలు విభిన్న బోధనా మెలకువలు, డిజిటల్ బోధన, కృత్రిమ మేధ ఉపయోగించి అభ్యాసాలు కల్పించడం, జీవన నైపుణ్యాలు అందించడం, పనితీరు మెరుగుపరుచుకోవడం, నూతన సాంకేతికలు అలవర్చుకోవడం వంటి అంశాల గురించి శిక్షణ అందిస్తారన్నారు. వీటన్నింటినీ ఉపాధ్యాయులు అవగాహన చేసుకుని తమ తరగతి బోధనలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి గౌడ్, ఆర్పీలు విజయభాస్కర్, శ్రావణ్, కిరణ్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న యువకులు

**వెంకటాపురం,మే 20 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన రాని బోయిన ప్రభాకర్(35)గత ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.అత్యంత పేదరికంలో ఉన్న ఆ కుటుంబం ఇంటి పెద్దను కోల్పోవడంతో విషయం తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ లు దశ దినకర్మల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ 8వేలు,50 కేజీల రైస్ బ్యాగును అందజేసి మానవత్వం చాటుకున్నారు.నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులను పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సోలం సతీష్,బంద రాములు,పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు,పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,గుండారపు కృష్ణ,మంచర్ల సాంబం,కుంట సందీప్,కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు కృష్ణమూర్తి,మంచర్ల రమేష్,బట్ట పురుషోత్తం,కుంట రఘుబాబు,బండ సాంబం,బంద శ్రీకాంత్,కాసుల చారి,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి




**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి):** కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు హసన్ పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం హసన్ పర్తి మండలంలోని హసన్ పర్తి, చింతగట్టు, మునిపల్లి, మల్లారెడ్డి పల్లి, సిద్దాపూర్, అర్వపల్లి వివిధ గ్రామాలలోని హమాలి ఇతర కార్మికులతో లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా హసన్ పర్తి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పుల్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ 11 సంవత్సరాల బిజెపి పాలనలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసేటువంటి విధంగా నరేంద్ర మోడీ పరిపాలన ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పెరిగే ధరలను నియంత్రించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను ఎక్కువగా మంజూరు చేయాలని, ఈ సందర్భంగా అశోక్ డిమాండ్ చేశారు రైతులకు కనీస మద్దతు ధర కల్పించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మోడీ విధానాలను నిరసిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందెల బిక్షపతి, కుక్కముడి రాజు,బద్రి .రమేష్, బొక్క రవి, చీకటి జయన్న, సారంగం, శ్రీనివాస్, మొగిలి, స్వామి, శంకర్, సమ్మయ్య, రాజు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిట్స్ లో ఫుల్ స్టాక్ వెబ్ అప్లికేషన్స్ పై ఇంటర్న్‌షిప్ కార్యక్రమం

**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి) :**
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్‌వర్క్స్- సిఎస్ఎన్), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ "సెమినార్ హాల్‌లో "ఫుల్ స్టాక్ వెబ్ అప్లికేషన్స్" పై ఆరు వారాల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ ఐకాన్ టెక్నాలజీస్ ఇంక్. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ జరాటి మాట్లాడుతూ, బహుళజాతి సంస్థలలో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి సంబంధించిన తాజా పరిణామాల గురించి జ్ఞానం మరియు నైపుణ్యాన్ని పెంపొందించే అవసరాన్ని పరిష్కరించడానికి ఇంటర్న్‌షిప్ కార్యక్రమం అంకితం చేయబడిందని పేర్కొన్నారు. ఇది బహుళజాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సహాయపడుతుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. సాఫ్ట్‌వేర్ తార్కికం మరియు కంప్యూటర్ టెక్నాలజీలకు సంబంధించి నైపుణ్యాలను సులభతరం చేయడానికి అవసరమైన సాధనాలు మరియు సాంకేతికతలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. విద్యార్థి సమాజంలో జ్ఞానం మరియు నైపుణ్యాలను నవీకరించడానికి ఇది ఉపయోగకరమైన



సాంకేతిక వేదిక అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు: డాక్టర్ వి. చంద్రశేఖర్ రావు, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సిఎస్ఇ( నెట్‌వర్క్స్) మరియు డాక్టర్ సంఘరత్న, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిఎస్ఇ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్, వరంగల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్‌వర్క్స్) విభాగాధిపతి, ప్రొఫెసర్ వి. శంకర్, డాక్టర్ స్వాతి వొడితల %ఎ% డాక్టర్. ఎస్. వెంకట్రాములు, అసోసియేట్ ప్రొఫెసర్ లు, (సిఎస్ఎన్), కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్,పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, 50 మంది ఇంజనీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్....

## టయోటా షోరూం వద్ద పైపులైను కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు.

**వరంగల్ తూర్పు 20 మే ప్రజాజ్యోతి :**
అండర్ రైల్వే జోన్ కు నీటి సరఫరా జరిగే ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైపులైను కు టయోటా షోరూం (అమ్మ వారి పేట వెళ్ళు రోడ్డు) వద్ద పగలడం వల్ల అట్టి పైపు లైనుకు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజుల పాటు (బుధ, గురు వారాల్లో) నీటి సరఫరా జరుగదని అట్టి ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఇన్చార్జి ఎస్ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అండర్ రైల్వే జోన్ పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట, ఖిలా వరంగల్, శివనగర్, ఉర్సు, కరీమాబాద్, చింతల్, పెరుకవాడ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని అట్టి ప్రాంతవాసులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యతతో విజయం సాధించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సి రెడ్డి**



**పాలకుర్తి మే 20/ ప్రజా జ్యోతి /**
రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఐక్యతతో విజయం సాధించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ బల మైన చరిత్ర కలిగిన పార్టీని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు తెలిపాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేసి సర్పంచులుగా ఎంపీటీసీలుగా కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించాలని తెలిపారు. పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి. ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని,ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. ఈ సమా వేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల, రాఘవరావు, రవీందర్రావు యాకంతరావు,, భూమా రంగయ్య, బైరు భార్గవ్, ఎండి సలీం, పాము శ్రీనివాస్, హరీష్, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్,మండల గ్రామ కోఆర్డినేటర్లు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం ముచర్ల గ్రామానికి చెందిన బొక్క మనోహర్ ఇటీవల పక్షవాతంతో కాళ్ళు, చేతులు పడిపోగా నేడు అతనికీ వీల్ చైర్ అందజేసి అండగా నిలిచిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పిసిసి అబ్జర్వర్ మాక్సూద్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు,సహృదయ వృద్ధాశ్రమ చైర్మన్ మహమ్మద్ యాకూబ్ - చోటే, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మదన్ గౌడ్, శ్రీరాం, గొర్రె కిరణ్, ముచేర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు మట్టెడ భరత్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతి ముద్దుబిడ్డ కామ్రేడ్ నానునాయక్ ఆశయాలను కొనసాగిద్దాం

**ఎం సి పి ఐ (యు )**

**జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్.**




వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని జయరాంతండాలో సోమవారం సాయంత్రం 6 గంటలకు ఘనంగా అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ 4వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్,రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడు తు కామ్రేడ్ మంద రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి ఈ సభ గుగులోతు నానునాయక్ ఆశయ సాధనే ధ్యేయం గా సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ కోరారు. మండలంలోని జయరాంతండా (ఎస్) లో ఈ సందర్భంగా నానునాయక్ విగ్రహానికి అశోక్ ఓంకార్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం నానునాయక్ పోరాడినట్టు తెలిపారు. నానునాయక్ ఆశయ సాధనకు పోరాడతామని నానునాయక్ గిరిజన పేద కుటుంబంలో పుట్టి ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపించాడని తెలిపారు. నాను నాయక్ మృతి బహుజన ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు. మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లోనడుస్తూ ప్రజాఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడని గుర్తు చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏ ఐ కే ఎఫ్ రాష్ట్ర నాయకుడిగా ఉద్యమాలు నిర్మించాడని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పుట్టి పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాడని కామ్రేడ్ నాను తమ తండాకు కావాలని ప్రజలను కూడకట్టి తన సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణం చేశాడని అన్నారు. అలాంటి కమ్యూనిస్టు నాయకుడు ఈ ప్రాంతంలో మళ్లీ ఎవరు పుట్టరు అని కొనియాడారు. కామ్రేడ్ నాను నాయక్ ఆశయాలను కొనసాగించాలని ఈ ప్రాంతంలో మళ్లీ ఎర్రజెండా ఎగరాలని అన్నారు. నేటి యువతరానికి నాను నాయక్ స్ఫూర్తి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా సుధీర్ రెడ్డి ,కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దార రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కర్ర రాజిరెడ్డి, సావిత్రి, మంద రవి, జిల్లా కమిటీ సభ్యులకు గుగులోతు అరుణ్ నాయక్, కాయిత వెంకన్న, బత్తిని కుమారస్వామి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ లో 32 లీటర్ల గుడుంబా స్వాధీనం



**ఆత్మకూరు, మే 20 (ప్రజాజ్యోతి)::** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో 32 లీటర్ల గుడుంబా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆత్మకూరు పోలీసులు దాడులు జరిపగా ఉడుత స్వప్న ఇంట్లో నిలువ చేసిన 32 లీటర్ల గుడుంబా గుర్తించారు. అట్టి గుడుంబా విలువ 6400 రూపాయలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## మిల్స్ కాలని సిఐ వెంకటరత్నం సస్పెండ్



**వరంగల్ సిటీ, మే20(ప్రజాజ్యోతి):**వరంగల్ నగరంలోని మిల్స్ కాలని సిఐ జె. వెంకటరత్నం ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించిననందుకు, అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసినట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాక



కొడకండ్ల రూరల్ ,మే 20 (ప్రజా జ్యోతి):గతంలో గ్రామాల అభివృద్ధి కోసం కోటి 90 లక్షలతో పనులను ప్రారంభించారు. వివిధ గ్రామాల్లో ప్రారంభించిన అభివృద్ధి పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేడు లక్ష్మక్క పల్లి, రామన్నగూడెం, పెద్ద బాయి తండా గ్రామానికి ఉదయం 8 గంటలకు హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు..

## గన్నీబ్యాగుల సమస్య లేకుండా చూడాలి



**ధరూర్, మే 20 :** రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, కేంద్రాలలో సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నరసింగరావు సూచించారు. మంగళవారం మండలంలోని భీంపురం, రేవులప ల్లి, గార్లపాడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, సెంటర్ నిర్వహణ తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుక్స్ వెరిఫికే షన్, ట్యాబ్ ఎంట్రీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం శోభారా ణి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

# సై టీబి చర్మ పరీక్షతో గుప్త టీబి నిర్ధారణ సులభం

**- డాక్టర్ గుగులోతు రవి**



**మరిపెడ,మే20(ప్రజాజ్యోతి):** జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మరియు టీబి పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సై టీబి చర్మ పరీక్ష పై డాక్టర్ రవి అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించడం జరిగింది.మంగళవారం టీబి నిర్ధారణ కొరకు తేమడా పరీక్షలు 64 మందికి తీసుకో వడం జరిగిందని తెలిపారు.గుప్త టీబి సంక్రమణను గుర్తించడానికి తదుపరి తరం పరీక్షగుప్త టీబి ని క్రియాశీలకంగా మారకముందే గుర్తించడం అనేది టీబి నిర్మూలన వ్యూహానికి మూలస్తంభం. మరిపెడ లో సై-టీబి చర్మ పరీక్షా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ముందస్తుగా గుర్తించడం ద్వారా క్షయవ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్ష.సై టీబి చర్మ పరీక్షను బలహీన వర్గాలలో టీబి సంక్రమణను గుర్తించడానికి ప్రత్యేకంగా రూపొందించామని,ఇది వ్యాధిని ముందస్తుగా గుర్తించడంలో సహాయపడుతుందని డాక్టర్ రవి అన్నారు.సై-టిబి పరీక్ష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,ముందస్తుగా గుర్తించడం ద్వారా క్షయవ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక చొరవ అని అన్నారు.మాట్లాడుతూ,ఈ పరీక్ష టీబి ఇన్ఫెక్షన్ను గుర్తించడానికి ఉద్దేశించబడిందని,అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఉప కేంద్రాలు టీ బి ని సమర్థవంతంగా,ఉచితంగా చికిత్స చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.ముందస్తు టీబి గుర్తింపు సౌకర్యాన్ని పొంది,టీబి రహిత సమాజం లక్ష్యానికి దోహదపడాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రం టీబీ ఎలిమినేషన్ లో భాగంగా 100 రోజుల టిబి క్యాంపెనింగ్ కార్యక్రమం మే 19 నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలలో మరియు సబ్సెంటర్ లలో నిర్వహించనున్నారు దీనికి గాను ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలోని వల్నరబుల్ పాపులేషన్ డేటానిఅందుబా టులోఉంచుకోవాల్సిందిగా కోరారు.వల్నరబుల్ పాపులేషన్ అనగాఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు టీబీ మందులు వాడి తగ్గినవారు,టీబీ పేషెంట్ యొక్క కుటుంబ సభ్యులు(గత రెండు సంవత్సరాలు గా ఉన్న వారి వివరాలు),షుగర్ వ్యాధిగ్రస్తులు,ధూమపానము అలవాటు ఉన్న వ్యక్తులు,60 సంవత్సరాల పైబడిన వారు,మాల్ న్యూట్రిషన్ వ్యక్తులు(%దీవీ×% 18 కంటే తక్కువగా ఉన్నవారు),దీర్ఘకాలిక వ్యాధులు అనగా డయాలసిస్ ఆస్తమా క్యాన్సర్ వంటి వ్యాధుల వారి వివరాలు,హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల వివరాలుఅందుబాటులో ఉంచుకోవాల్సిందిగా తెలియజేస్తుఉత్తమ ఫలితాలను పొందడానికి క్షేత్ర స్థాయిలో పరీక్షను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో టీబి హెల్త్ సూపర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,ల్యాబ్ టెక్నిషన్ అనిత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి ఒరుగు.. సంపాదన మెరుగు

**- ఏపీ, కర్ణాటకల నుంచి కాయల దిగుమతి - కోసి ఎండ బెట్టి, ఒరుగు చేసి ఎగుమతి**

**- పల్లె జనానికి రోజంతా కావలసినంత పని - దాదాపు రెండు నెలల పాటు ఉపాధి**



నవాబ్పేట, మే 20 : పల్లె జనానికి మామిడి ఒరుగు ఉపాధి చూపుతోంది. వేసవిలో దాదాపు రెండు నెలలు కడుపు నింపుతోంది. ఈ సీజన్లో సాధారణంగా గ్రామీణ ప్రజలు, ప్రధానంగా మహిళలు మామిడి పండ్లు విక్రయిస్తుంటారు. తోటలు ఉన్న రైతులు కొందరు నేరుగా ప్రజలకు పచ్చడి కాయలు అమ్ముతుంటారు. మరికొందరు మార్కెట్లో విక్రయిస్తుంటారు. అందుకు భిన్నంగా మహబూబ్నగర్, వికారాబాద్ జిల్లాల సరిహద్దు మండలాల్లో మామిడి ఒరుగు తయారు చేసి జీవనోపాధి పొందుతున్నారు.

### ఒక వ్యక్తితో ప్రారంభం

ఒక వ్యక్తితో ప్రారంభమైన మామిడి ఒరుగు తయారీ ఇప్పుడు దాదాపు ఐదారు గ్రామాల్లో కొనసాగుతోంది. రుద్రారం గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్ 12 ఏళ్ల క్రితం మామిడి ఒరుగు తయారీని ప్రారంభించాడు. అతడి స్ఫూర్తితో మరికొంత మంది ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఇలా చుట్టుపక్కల గ్రామాల్లోనూ విస్తరించింది. ప్రస్తుతం ప్రతి గ్రామంలో 10 నుంచి 15 మంది మామిడి ఒరుగు తయారు చేయిస్తున్నారు. ఒక్కో వ్యక్తి వద్ద దాదాపు 30 మహిళలు పని చేస్తారు. వారంతా మామిడి కాయలను కోసి ముక్కలు చేసి ఎండ పెట్టి ఒరుగు చేస్తున్నారు.

### రూ. 50 వేల వరకు ఆదాయం

ఒరుగు తయారీకి అవసరమైన మామిడి కాయలు స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్, అనంతపూర్, కర్ణాటకలోని బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఇంటిల్లిపాది కలిసి వాటిని ముక్కలుగా కోసి ఎండబెట్టి ఒరుగు తయారు చేస్తారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు కూడా తల్లిదండ్రులతో కలిసి ఈ పనిలో నిమగ్నం అవుతారు. తమ చదువుకు, పుస్తకాల కొనుగోలుకు అవసరమైన డబ్బు సంపాదించు కుంటారు. ప్రస్తుతం రుద్రారం, రాంసింగ్ తండా, మరికల్, కన్మన్కాల్వ, కొత్తపల్లి తదితర గ్రామాల్లో మామిడి ఒరుగు తయారీ జోరుగా సాగుతోంది. గ్రామంలో ఎక్కడ చూసిన ఎండబెట్టిన ఒరుగు కనిపిస్తోంది. స్థానికంగా మార్కెటింగ్ సదుపాయం లేకపోవడంతో ఒరుగును నిజామాబాద్ జిల్లాకు తీసుకెళ్లి విక్రయిస్తారు. అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలతో పాటు, దేశాలకు కూడా ఎగుమతి చేస్తారు. ఇలా సీజన్ ముగిసే వరకు ఒక్కో మహిళ రూ. 30 నుంచి రూ. 50 వేల వరకు సంపాదించుకుంటుంది.